క్లుప్తంగా

వలంటీర్‌కు పరామర్శ



వలంటీర్‌ను పరామర్శిస్తున్న ఆలూరు సాంబశివారెడ్డి

పుట్లూరు: చెర్లోపల్లి గ్రామ వలంటీర్ రాజేశ్వరిని రాష్ట్ర ప్రభుత్వ విద్యా సలహాదారు ఆలూరు సాంబశివారెడ్డి పరామర్శించారు. ఆమె పక్షం రోజుల క్రితం రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడింది. విషయం తెలుసుకున్న ఆలూరు సాంబశివారెడ్డి రాజేశ్వరి ఆరోగ్యపరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. వైద్యఖర్చులకు రూ.50 వేలు సాయమందించారు. వైఎస్సార్‌సీపీ నాయకులు మూలి వెంకటరామిరెడ్డి, మాబూసాహేబ్ ఉన్నారు.

నేడు 'గడప గడపకూ మన ప్రభుత్వం'

బుక్కరాయసముద్రం: చెన్నంపల్లిలో గురువారం మధ్యాహ్నం గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ అంకే నరేష్ తెలిపారు. ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి, ప్రభుత్వ విద్యా సలహాదారు ఆలూరు సాంబశివారెడ్డి హాజరవుతారన్నారు. ప్రజా ప్రతినిధులు, వైఎస్సార్ సీపీ శ్రేణులు పాల్గొనాలని కోరారు.

పుట్లూరు: కడవకల్లు, సంజీవపురం గ్రామాల్లో గురువారం గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించనున్నట్లు వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ నాగేశ్వరరావు తెలిపారు. ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి హాజరవుతారన్నారు. వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొనాలని కోరారు.

కుటుంబ ఆరోగ్య సేవలపై సర్వే



నిదనవాడలో సర్వే చేస్తున్న వైద్య సిబ్బంది

శింగనమల: తరిమెల పీహెచ్‌సీ పరిధిలోని నిదనవాడ గ్రామంలో జాతీయ కుటుంబ ఆరోగ్య సేవలపై బుధవారం వైద్య సిబ్బంది సర్వే చేపట్టారు. ఈసర్వేలో గర్భిణులకు అందుతున్న ఆరోగ్య సేవలు, పీహెచ్‌సీలో జరిగిన ప్రసవాలు, బాలింతలకు అందిస్తున్న వైద్య సేవలు, ప్రధాన మంత్రి మాతృ వందన యోజన, జననీ సురక్ష యోజన లబ్ధి, మధుమేహం, రక్తపోటు, అంటు వ్యాధులు, వ్యాధి నిరోధక టీకాలు, రక్త హీనత లోపంతో ఉండేవారికి అందుతున్న వైద్య సేవలను అడిగి తెలుసుకున్నారు. వాటిపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో మండల వైద్యాధికారి డాక్టర్. శంకర్‌నాయక్, జిల్లా నోడల్ టీం సభ్యులు గోవింద గౌడ్, షఫీ, మోహన్‌బాబు, సీహెచ్‌ఓ బాలాజీరావు, సిబ్బంది పాల్గొన్నారు.

పెద్దమ్మ గుడి ధ్వంసం



పెద్దమ్మ గుడిని తొలగించిన దృశ్యం

బుక్కరాయసముద్రం: బొమ్మలాటపల్లి సమీపంలోని సంజీవపురం క్రాస్ వద్ద మంగళవారం రాత్రి పెద్దమ్మ గుడిని ధ్వంసం చేశారు. పోలీసులు, స్థానికులు తెలిపిన వివరాలు.. సంజీవపురం క్రాస్ వద్ద 30 ఏళ్ల క్రితం పెద్దమ్మ గుడి నిర్మించారు. అప్పటి నుండి ఇప్పటి వరకు పూజలు నిర్వహిస్తున్నారు. బొమ్మలాటపల్లి గ్రామానికి చెందిన కొందరు వ్యక్తులు ఈ స్థలం తమదే అంటూ రాత్రికి రాత్రే పెద్దమ్మ తల్లి గుడి కూల్చేశారు. ఆలయంలో అమ్మవారి ముఖ కవచం, 10 తులాల వెండి, నాగ పడగలు ఎత్తుకెళ్లినట్లు గుడి నిర్వాహకులు పెద్దన్న, శివ శంకర్, శివమణి, పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోలీసులు కేసు నమోదు చేశారు.

మైన్స్ యజమానులు నిబంధనలు పాటించాలి



మాట్లాడుతున్న డీఎస్పీ గంగయ్య

తాడిపత్రి: గనుల్లో బ్లాస్టింగ్‌కు సంబంధించి నిబంధనలు తప్పకుండా పాటించాలని డీఎస్పీ సీఎం గంగయ్య మైన్స్ యజమానులకు సూచించారు. బుధవారం పట్టణ పోలీస్ స్టేషన్‌లో వారితో సమావేశం నిర్వహించారు. గనుల్లో బ్లాస్టింగ్ సమయంలో తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. గనులు భూగర్భశాఖ అధికారుల అనుమతి తప్పక తీసుకోవాలని తెలిపారు. థర్డ్ పార్టీతో బ్లాస్టింగ్ చేయించాల్సి వచ్చినపుడు తప్పక ఆయా ఏజెన్సీల నుంచి అగ్రిమెంట్ చేసుకోవాలన్నారు. లైసెన్స్ ఉన్న వారి నుంచి మాత్రమే పేలుడు పదార్థాలు కొనుగోలు చేయాలన్నారు. బ్లాస్టింగ్ సమయంలో చుట్టుపక్కల 500 మీటర్ల వరకు ప్రజలుగానీ, జన సంచారం లేకుండా చూసుకోవాలన్నారు. యాడికి సీఐ శంకర్‌రెడ్డి, అసిస్టెంట్ జియాలజిస్ట్ ఆదినారాయణ తదితరులు పాల్గొన్నారు.

భావితరాల భవిష్యత్తుకు భరోసా జగన్



గుంతకల్లు 4వ వార్డులో డిస్‌ప్లే బోర్డును ఆవిష్కరిస్తున్న చైర్‌పర్సన్ భవాని, వీసీ నైరుతిరెడ్డి



గుత్తి మండలం వన్నేదొడ్డిలో మాట్లాడుతున్న ఎంపీపీ విశాలాక్షి



పామిడిలో సంక్షేమ బోర్డును ఆవిష్కరిస్తున్న దృశ్యం



బీకేఎస్ మండలం జన చైతన్య నగర్ కాలనీలో జెండా ఆవిష్కరిస్తున్న నాయకులు

గుంతకల్లుటౌన్: సీఎం జగన్‌మోహన్ రెడ్డితోనే భావితరాలకు బంగారు భవిష్యత్తు సాధ్యమని మున్సిపల్ చైర్‌పర్సన్ ఎన్.భవాని, వైస్ చైర్‌పర్సన్ నైరుతిరెడ్డి తెలిపారు. బుధవారం పట్టణంలోని 4వ వార్డులో కౌన్సిలర్ జింకల సుజాత, 25వ వార్డులో కోఆప్షన్‌సభ్యుడు ఫ్లయింగ్‌మాబుల ఆధ్వర్యంలో వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమాలు జరిగాయి. జేసీఎస్ కన్వీనర్లు జింకల రామాంజినేయులు, ఖలీల్, మోహన్ పాల్గొన్నారు.

గుత్తి రూరల్: వన్నేదొడ్డి గ్రామంలో బుధవారం వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం నిర్వహించారు. ఎంపీపీ గాండ్లపాటి విశాలాక్షి, సర్పంచ్‌లు బేడల లక్ష్మీదేవి, మక్కెల చంద్ర వైఎస్సార్‌సీపీ జెండా, సంక్షేమ బోర్డును ఆవిష్కరించారు. వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ గోవర్ధన్‌రెడ్డి, సచివాలయ రూరల్ కన్వీనర్ సుభాష్‌రెడ్డి, బేడల వెంకట్రాముడు, మల్లయ్యయాదవ్, ప్రవీణ్‌కుమార్‌యాదవ్, రామరంగారెడ్డి, గోపాల్‌రెడ్డి పాల్గొన్నారు.

పెద్దవడుగూరు : చిట్టూరు సచివాలయం వద్ద వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం నిర్వహించారు. ఈఓఆర్‌డీ నాగేశ్వరశాస్త్రి, చిట్టూరు సర్పంచ్ ధనలక్ష్మి, రాంపురం సర్పంచ్ సుధాకర్‌రెడ్డి సంక్షేమబోర్డును ఆవిష్కరించారు. నాయకులు నాగభూషణ, శ్రీరాములు పాల్గొన్నారు.

పామిడి: పామిడిలోని మదీనా–2 సచివాలయానికి బుధవారం వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం నిర్వహించారు. పంచాయతీ కార్యాలయ సీనియర్ అసిస్టెంట్ ఖాజామోహిద్దీన్ ఛిష్టీ, పార్టీ జిల్లా ఈసీ మెంబర్ బోయ రామచంద్ర, బీసీసెల్ పట్టణ కన్వీనర్ చీమల నగేష్ తదితరులు పాల్గొన్నారు.

బుక్కరాయసముద్రం: మండలంలోని జన చైతన్య నగర్ కాలనీలో ఉన్న సచివాలయం–5లో సర్పంచ్ పార్వతి అధ్యక్షతన ఏపీకి జగనే ఎందుకు కావాలంటే కార్యక్రమాన్ని నిర్వహించారు. జెడ్పీటీసీ భాస్కర్ నాయకులతో కలిసి వైఎస్సార్‌సీపీ జెండా ఆవిష్కరించారు. నాయకులు ఆలూరి రమణారెడ్డి, మండల కన్వీనర్ అంకే నరేష్, జేసీఎస్ మండల కన్వీనర్ బయపరెడ్డి, ఎంపీటీసీ బుల్లే సుజాత పాల్గొన్నారు.

శింగనమల: సోదనపల్లి సచివాలయంలో బుధవారం వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం నిర్వహించారు. డీసీఎంఎస్ డైరెక్టర్ బొమ్మన శ్రీరామిరెడ్డి, ఎంపీపీ యోగేశ్వరి, సర్పంచ్ బొమ్మన గోపాలురెడ్డి, ఎంపీటీసీ జయన్న పాల్గొన్నారు.

తాడిపత్రిటౌన్: పట్టణంలోని టైలర్స్ కాలనీ, రూరల్‌లోని హుసేనాపురంలో బుధవారం వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం జరిగింది. వైఎస్సార్‌సీపీ జిల్లా ఉపాధ్యక్షుడు బాబయ్య, పట్టణ కన్వీనర్ జావీద్‌ఖాద్రీ, మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ ఓబుళరెడ్డి, వక్ఫ్‌బోర్డ్ సెక్రటరీ బాబా, మండల కన్వీనర్ పల్లైనాగేశ్వరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

యాడికి: కమలపాడు గ్రామ సచివాలయం వద్ద బుధవారం వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ బొంబాయి రమేష్ నాయుడు, జెడ్పీటీసీ మాజీ సభ్యుడు వెంకటరామిరెడ్డి, వైస్ ఎంపీపీ చెన్న సంక్షేమ పథకాల బోర్డును, వైఎస్సార్‌సీపీ జెండాను ఆవిష్కరించారు. మాజీ సర్పంచు భీమేశ్వరరెడ్డి, నాయకులు భాస్కరరెడ్డి, బీసీ మల్లికార్జున, సచివాలయాల మండల కన్వీనర్ శివ ప్రసాద్, యాడికి ఉప సర్పంచు కాసా చంద్ర మోహన్, ఎంపీటీసీలు నాగరాజు, రామ్మోహన్ పాల్గొన్నారు.

నార్పల: కేసేపల్లిలో బుధవారం వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. రాష్ట్ర ఎంఎస్‌ఎంఈ డైరెక్టర్ నిట్టూరు రఘునాథ్‌రెడ్డి సంక్షేమ బోర్డుతో పాటువైఎస్సార్‌సీపీ జెండాను ఆవిష్కరించారు. జెడ్పీ వైస్ చైర్‌పర్సన్ నాగరత్నమ్మ, ఎంపీపీ నాగేశ్వరావు, ఎంపీటీసీ సావిత్రి, జిల్లా అధికార ప్రతినిధి మిద్దె కుళ్లాయప్ప, అగ్రిబోర్డ్ చైర్మన్ నాగలింగారెడ్డి, వైస్ ఎంపీపీ మల్లేశ్వరయ్య తదితరులు పాల్గొన్నారు.

గార్లదిన్నె: మర్తాడు–2 గ్రామ సచివాలయంలో బుధవారం వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం నిర్వహించారు. సర్పంచు వరలక్ష్మి, నాయకులు, గ్రామ సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

యల్లనూరు: యల్లనూరు సచివాలయం–1లోబుధవారం వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం నిర్వహించారు. జెడ్పీటీసీ సభ్యుడు భోగతి ప్రతాప్‌రెడ్డి సర్పంచు పెద్ద ఓబులమ్మ, ఉప సర్పంచు సూరితో కలిసి జెండా, సంక్షేమ బోర్డును ఆవిష్కరించారు. సచివాలయ కన్వీనరు జాఫర్ తదితరులు పాల్గొన్నారు.

గుంతకల్లు రూరల్: పాతకొత్తచెరువు గ్రామంలో బుధవారం ఏపీకి జగనే ఎందుకు కావాలంటే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎంపీపీ టీవీ మాధవి, జెడ్పీటీసీ కదిరప్ప సర్పంచ్ మల్లికార్జున, ఎంపీటీసీ వెంకటరెడ్డితో కలిసి సంక్షేమ బోర్డును ఆవిష్కరించారు.



పాతకొత్తచెరువులో సంక్షేమ బోర్డు ఆవిష్కరణ



గార్లదిన్నె మండలం మర్తాడులో సంక్షేమ బోర్డును ఆవిష్కరిస్తున్న దృశ్యం



యల్లనూరులో సంక్షేమ బోర్డు ఆవిష్కరణ



శింగనమల మండలం సోదనపల్లిలో సంక్షేమ బోర్డు ఆవిష్కరిస్తున్న నాయకులు



తాడిపత్రి మండలం హుసేనాపురంలో ప్రచారం నిర్వహిస్తున్న నాయకులు



యాడికి మండలం కమలపాడులో వైఎస్సార్‌సీపీ జెండా ఆవిష్కరిస్తున్న నాయకులు



నార్పల మండలం కేసేపల్లిలో సంక్షేమ బోర్డును ఆవిష్కరిస్తున్న రఘునాథరెడ్డి

సచివాలయాలతో అర్హులందరికీ సంక్షేమ ఫలాలు

• ప్రభుత్వ విద్యా సలహాదారు ఆలూరు సాంబశివారెడ్డి



సచివాలయ సిబ్బంది, వైఎస్సార్‌సీపీ నాయకులతో ఆలూరు సాంబశివారెడ్డి

యల్లనూరు: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సచివాలయాల ద్వారా అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ ఫలాలు అందిస్తున్నారని ప్రభుత్వ విద్యా సలహాదారు ఆలూరు సాంబశివారెడ్డి అన్నారు. బుధవారం పెద్దమల్లేపల్లిలో సచివాలయం, వైఎస్సార్ హెల్త్ క్లినిక్, మహిళా పాల డెయిరీని ప్రారంభించారు. అనంతరం సచివాలయం, వైఎస్సార్ హెల్త్ క్లినిక్, పాలడెయిరీ స్థల దాత మూలగిరి క్రిష్టాచార్లును ఘనంగా సన్మానించారు. చింతకాయమంద–1లో గ్రామ సచివాలయం, వైఎస్సార్ హెల్త్ క్లినిక్, కల్లూరులో వైఎస్సార్ హెల్త్ క్లినిక్, రైతుభరోసా కేంద్రాన్ని ప్రారంభించారు. అలాగే చింతకాయమంద, బొప్పేపల్లి, కూచివారిపల్లిలో ఇంటింటికీ తిరిగి సమస్యలు తెలుసుకోవడంతో పాటు ప్రభుత్వ లబ్ధిని వివరించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ టీడీపీ హయాంలో సామాన్యులు తమ సమస్యలను చెప్పుకోవాలంటే ఎవ్వరికీ చెప్పుకోవాలో తెలియక అనేక ఇబ్బందులు పడేవారన్నారు. జగనన్న ప్రభుత్వంలో గ్రామ సచివాలయాల ద్వారా అలాంటి సమస్యలకు చెక్ పెట్టారన్నారు. రైతన్నలు పట్టణాలకు వెళ్లకుండా గ్రామంలోని రైతు భరోసా కేంద్రాలు ఏర్పాటు చేసి ఎరువులు, విత్తనాలు, పంట అమ్మకం వరకు సేవలు అందిస్తున్నారన్నారు. ఊరూరా వైఎస్సార్ హెల్త్ క్లినిక్ ఏర్పాటు చేసి గ్రామాల్లోనే వైద్యం అందేలా చర్యలు తీసుకున్నారన్నారు.

రూ.35లక్షల నిధులతో తారురోడ్డు నిర్మాణం

తిమ్మంపల్లి విద్యుత్ సబ్‌స్టేషన్ నుంచి చింతకాయమంద గ్రామంలోకి దాదాపు రూ.35 లక్షలతో నిర్మించిన తారురోడ్డును ప్రభుత్వ విద్యా సలహాదారు ఆలూరు సాంబశివారెడ్డి ప్రారంభించారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ జిల్లా ప్రచార కమిటీ అధ్యక్షుడు ఈశ్వరరెడ్డి, జెడ్పీటీసీ సభ్యుడు భోగతి ప్రతాప్‌రెడ్డి, ఎంపీపీ గంగాదేవి, సర్పంచులు రామాంజులరెడ్డి, విజయలక్ష్మి, ప్రభాకర్‌రెడ్డి, నాగేంద్ర, సాయికుమార్, వైఎస్సార్‌సీపీ నాయకులు బొప్పేపల్లి రామాంజులరెడ్డి, సుబ్బిరెడ్డి, సూరి, ప్రతాప్‌రెడ్డి, పెద్దిరెడ్డి, బాలవెంకటరెడ్డి, పురుషోత్తంనాయుడు, విజయభాస్కర్‌రెడ్డి, బాల నాగిరెడ్డి, మహిళా నేత పసుపులేటి పద్మావతమ్మ, సందీప్‌రాయల్, చంద్ర, జయరామిరెడ్డి, నాగేంద్రరెడ్డి , శ్రీనివాసులరెడ్డి, నాగరంగయ్య, వెంకటరమణ, సచివాలయ కన్వీనరు విజయ్ తదితరులు పాల్గొన్నారు.

ప్రతి ఒక్కరికీ పనులు కల్పించండి



మాట్లాడుతున్న ఏపీడీ వెంకటరత్నం

యల్లనూరు: ఉపాధి కూలీలందరికీ పనులు కల్పించాలని ఏపీడీ వెంకటరత్నం సిబ్బందికి సూచించారు. బుధవారం ఎంపీడీఓ కార్యాలయంలో ఉపాధి సిబ్బందితో సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఏపీడీ మాట్లాడుతూ జాబ్‌కార్డు ఉన్న ప్రతి ఒక్కరూ పనులకు హాజరయ్యేలా చూడాలన్నారు. మండలవ్యాప్తంగా ఉద్యాన పంటలు సాగుచేసుకున్న రైతులు పండ్లమొక్కలను కాపాడుకోవాలన్నారు. సమావేశంలో ఏపీఓ షబ్బీర్‌బాషా, ఈసీ బబ్లు, ఏపీడీ అసిస్టెంట్ నరేంద్ర, టీఏలు ప్రతాప్, అదిల్, శ్రీనివాసులు, శంకర్, జయరాం, ఫీల్డ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

గుత్తి కోట సందర్శన

గుత్తి: గుత్తి దుర్గాధిపతి, సండూరు సంస్థానపు రాజు మురారీరావు ఘోర్పడే వారసుడు ఇంద్రిజిత్ ఘోర్పడే,, మరికొందరు బుధవారం ఉదయం గుత్తి కోటను సందర్శించారు. గుత్తి కోట సంరక్షణ సమతి వ్యవస్థాపకులు విజయభాస్కర్, గైడ్ రమేష్, సిబ్బంది వారికి స్వాగతం పలికారు. కోట కింద భాగంలో ఉన్న ఫిరంగులను, కోటలోని ఏనుగుల శాల, గుర్రపు శాల, చీకటి గది, రంగ మంటపం, బావులు, ఆలయాలు సందర్శించారు. 1735–1773 మధ్య కాలంలో మురారి ఘోర్పడే గుత్తి దుర్గాధిపతిగా పాలన సాగించారు.

హత్యపై కేసు నమోదు

యల్లనూరు: మండలంలోని మేడికుర్తి – నిట్టూరు గ్రామ సరిహద్దులో పొలం గట్టు విషయంగా మంగళవారం చోటు చేసుకున్న ఘర్షణలో రైతు నాగార్జున మృతి చెందిన విషయం తెలిసిందే. ఘటనపై హతుడి తండ్రి ఆదినారాయణ ఫిర్యాదు మేరకు నిట్టూరుకు చెందిన వెంకటరెడ్డి, ఆయన భార్య శకుంతల, కుమారుడు పెద్దిరెడ్డిపై బుధవారం కేసు నమోదు చేసినట్లు సీఐ సుబ్రహ్మణ్యం తెలిపారు.

వాహనాల వేలం

తాడిపత్రిటౌన్: రూరల్‌పోలీస్‌స్టేషన్‌లో బుధవారం వాహనాల వేలం నిర్వహించారు. మొత్తం 10 వాహనాలకు గాను రూ.2,31,280 ఆదాయం వచ్చినట్లు ఎస్‌ఐ గౌస్ మహ్మమద్ తెలిపారు. కార్యక్రమంలో సీఐ లక్ష్మీకాంత్‌రెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

ఇరువర్గాలపై కేసు నమోదు

యాడికి: ఇంటి ముందు కాలువ నీళ్లు ఊడ్చుకునే విషయంలో గొడవ పడిన ఇరువర్గాలపై బుధవారం పోలీసులు కేసు నమోదు చేశారు. రాయలచెరువు గ్రామంలో బాబా ఫకృద్దీన్, షేక్ చాంద్‌బాషా, నరేష్ ఇంటి పక్కన ఉన్న సయ్యద్, జిగును దంపతులతో కాలువ నీళ్లు ఊడ్చుకునే సమయంలో గొడవపడ్డారు. సమాచారం అందుకున్న ఎస్‌ఐ గురుప్రసాద్‌రెడ్డి అక్కడికి చేరుకుని ఇరువర్గాలకు సర్దిచెప్పారు. అనంతరం ఇరువర్గాల ఫిర్యాదు మేరకు ఐదుగురిపై కేసు నమోదు చేసినట్లు ఎస్‌ఐ పేర్కొన్నారు.

'వైఎస్సార్ కంటి వెలుగు' వరం

యాడికి: వైఎస్సార్ కంటి వెలుగు కార్యక్రమం పేదలకు వరంలాంటిదని తాడిపత్రి సబ్ డివిజన్ కంటి వైద్య నిపుణుడు మధుసూదన్ రాజు అన్నారు. బుధవారం రాయలచెరువు నం:1 ప్రాథమిక పాఠశాలలో 62 మంది విద్యార్థులకు ఉచిత కంటి వైద్య పరీక్షలు నిర్వహించిచారు. ముగ్గురు విద్యార్థులకు కంటి అద్దాలు పంపిణీ చేశామని మధుసూదన్‌రాజు తెలిపారు. హెచ్‌ఎం జయమ్మ, ఉపాధ్యాయురాలు మునీశ్వరీ ఉన్నారు.

ఢిల్లీవాసికి గాయాలు

గుత్తి: రైలు కింద నుంచి దూరి మరో ప్లాట్‌ఫాం పైకి వెళ్లేందుకు ప్రయత్నించిన ఢిల్లీ వాసి తీవ్రంగా గాయపడ్డాడు. జీఆర్పీ ఎస్‌ఐ నాగప్ప తెలిపిన మేరకు... ఢిల్లీకి చెందిన ఆశారాం బుధవారం ఉదయం గుత్తి రైల్వే స్టేషన్‌లోని 2వ ప్లాట్‌ఫారం నుంచి 1వ ప్లాట్‌ఫారంపైకి వెళ్లేందుకు పట్టాలపై ఆగి ఉన్న గూడ్స్ రైలు కింద దూరాడు. అదే సమయంలో రైలు కదిలింది. దీంతో రైలు కింద ఉన్న ఆశారాం తీవ్రంగా గాయపడ్డాడు.

డిప్యూటీ డీఈఓని కలిసిన ప్రైవేటు పాఠశాలల యజమానులు

తాడిపత్రిటౌన్: గుత్తి డిప్యూటీ డీఈఓగా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన శ్రీదేవిని బుధవారం తాడిపత్రిలోని ప్రైవేట్ పాఠశాలల కరస్పాండెంట్లు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వారు ఆమెను శాలువాతో సత్కరించారు. కార్యక్రమంలో ఎంఈఓ నాగరాజు, సూర్యస్కూల్ పాఠశాల కరస్పాండెంట్ దూదేకుల బాబాయ్య తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ఎమ్మెల్యే వైవీఆర్ జన్మదిన వేడుకలు



ఎమ్మెల్యే వైవీఆర్‌కు శుభాకాంక్షలు తెలియజేస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్ భవాని తదితరులు



ఎమ్మెల్యే వైవీఆర్‌కు తీర్థప్రసాదాలను అందజేస్తున్న ఈఓ, అర్చకులు

గుంతకల్లు టౌన్/ గుంతకల్లు రూరల్: ఎమ్మెల్యే వై.వెంకటరామిరెడ్డి 64వ పుట్టినరోజు వేడుకలు బుధవారం పార్టీ కార్యాలయంలో ఘనంగా జరిగాయి. తొలుత ఎమ్మెల్యే వైవీఆర్ కసాపురం శ్రీ నెట్టికంటి ఆంజనేయస్వామి ఆలయాన్ని సందర్శించారు. ఆలయ ప్రాంగణంలో ఎమ్మెల్యే భారీ కేక్ కట్ చేశారు. అనంతరం పార్టీ కార్యాలయంలో వైఎస్సార్‌సీపీ శ్రేణులు ఏర్పాటు చేసిన భారీ కేక్‌ను ఎమ్మెల్యే కట్ చేసి స్వీట్లు పంచిపెట్టారు. గుంతకల్లు, గుత్తి మున్సిపల్ చైర్‌పర్సన్‌లు ఎన్.భవాని, వన్నూర్‌బీ, ఆర్‌డీఓ శ్రీనివాసులు రెడ్డి, డీఎస్పీ నరసింగప్ప, మున్సిపల్ కమిషనర్ మల్లికార్జున, అధికారులు, సిబ్బంది, ప్రజాప్రతినిధులు, పార్టీ శ్రేణులు, మహిళలు భారీగా తరలివచ్చి ఎమ్మెల్యేకు పూలమాల, శాలువాలు వేసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా పార్టీ శ్రేణులు ప్రార్థనా మందిరాల వద్ద ఉండే నిరాశ్రయులకు భోజన ప్యాకెట్లు పంపిణీ చేశారు. ఎమ్మెల్యే జన్మదిన వేడుకల్లో భాగంగా పార్టీ యువజన విభాగం నాయకులు జగనన్న సంక్షేమ పథకాలతో కూడిన డిజిటల్ బోర్డులు, ఎమ్మెల్యే వైవీఆర్ భారీ హోర్డింగ్‌లతో బుధవారం రాత్రి ర్యాలీ నిర్వహించారు. టీసీ సంఘం జాతీయ అధ్యక్షుడు ఉదయకిరణ్ నివాసం వద్ద జరిగిన వేడుకల్లో ఎమ్మెల్యే వైవీఆర్ పాల్గొని కేక్ కట్ చేశారు.

'ఆడుదాం ఆంధ్రా' విజయవంతం చేయండి

గుత్తి రూరల్: గ్రామాల్లో డిసెంబర్ 15 నుంచి ప్రారంభమయ్యే ఆడుదాం ఆంధ్రా క్రీడా పోటీలను విజయవంతంగా నిర్వహించాలని ఎంపీడీఓ శివాజీరెడ్డి, ఎంఈఓ రవినాయక్‌లు ఆదేశించారు. బుధవారం పట్టణంలోని ఎంపీడీఓ కార్యాలయంలో మండలంలోని సచివాలయ ఉద్యోగులు, ఏఎస్‌ఎం, మహిళా పోలీసులతో వారు ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ, ఎంఈఓలు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లోని యువతీ, యువకులను క్రీడల్లో ప్రోత్సహించేందుకు ఆడుదాం ఆంధ్ర కార్యక్రమం రిజిస్ట్రేషన్లను ప్రభుత్వం ఈ నెల 27 నుంచి ప్రారంభించిందన్నారు. గ్రామ స్థాయిలో జరిగే క్రీడా పోటీలు సచివాలయ పరిధిలో నిర్వహించాలన్నారు. కార్యదర్శులు ధనలక్ష్మి, మసూద్‌వలి, సిబ్బంది అబ్దుల్, రాజేష్, సచివాలయ ఉద్యోగులు పాల్గొన్నారు.

కానిస్టేబుల్ కుటుంబానికి ఆర్థికసాయం



చెక్కు అందిస్తున్న కమాండెంట్ గంగాధర్ రావు

బుక్కరాయసముద్రం: అనారోగ్యంతో మృతి చెందిన ఏపీఎస్పీ 14వ బెటాలియన్ కానిస్టేబుల్ ఉదయ్ భాస్కర్ కుటుంబానికి సీసీఎస్ డెత్ రిలీఫ్ ఫండ్ కింద రూ.లక్ష చెక్కును కమాండెంట్ గంగాధర్ రావు బుధవారం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోలీసుల సిబ్బంది సంక్షేమానికి ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపడుతోందన్నారు. ప్రభుత్వం నుంచి రావాల్సిన బెనిఫిట్స్ వచ్చేటట్లు చర్యలు చేపడుతామన్నారు. కారుణ్య నియామకం కింద ఉదయ్‌భాస్కర్ భార్య దీపికకు ఉద్యోగం వచ్చేటట్లు కృషి చేస్తామన్నారు. అడిషనల్ కమాండెంట్ నాగేశ్వరప్ప, ఏఓ నాగభూషణమ్మ, అసిస్టెంట్ ఏఓ విజయ కుమార్, సీసీఎస్ రిజర్వ్ సబ్ ఇన్‌స్పెక్టర్ సురేష్, బెటాలియన్ పోలీసు అసోసియేషన్ అధ్యక్షుడు పెద్దయ్య పాల్గొన్నారు.

గ్రామాల్లో 'వికసిత్ భారత్ సంకల్పయాత్ర'

పామిడి: ఎద్దులపల్లి, పాళ్యం పంచాయతీ గ్రామాల్లో బుధవారం వికసిత్ భారత్ సంకల్పయాత్ర సభలు నిర్వహించారు. ఈసందర్భంగా కేంద్ర ప్రభుత్వ పథకాలను అధికారులు వివరించారు. సర్పంచ్‌లు జీ వెంకటరమణమ్మ, బీ రామాంజనేయులు, ఎంపీడీఓ డీ ప్రభాకర్‌నాయక్, ఈఓఆర్డీ బీవీ శశికళ, జీ వీరాంజనేయులు, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

గార్లదిన్నె: పెనకచెర్ల,పెనకచెర్లడ్యాంలో బుధవారం అధికారులు వికసిత్ భారత్ సంకల్పయాత్ర కార్యక్రమం నిర్వహించారు.ఈసందర్భంగా ఇన్‌చార్జ్ ఎంపీడీఓ వెంకటలక్ష్మి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అందించిన పథకాలు ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. సర్పంచులు ఉషారాణి, బచ్చలన్న అధికారులు పాల్గొన్నారు.

బాలిక అదృశ్యం



అఖిల(ఫైల్)

పెద్దవడుగూరు: అప్పేచర్ల గ్రామానికి చెందిన బాలిక అదృశ్యమైంది. పోలీసులు తెలిపిన వివరాలు.. గ్రామానికి చెందిన రామాంజనేయులు కుమార్తె అఖిల(17) ఈనెల 27న ఇంటి నుంచి వెళ్లి తిరిగి రాలేదు. దీంతో కుటుంబ సభ్యులు తెలిసినా చోటల్లా వెతికినా ఫలితం లేకపోయింది. బుధవారం బాలిక తండ్రి పోలీసులకు ఫిర్యాదు చేశాడు. బాలిక ఆచూకీ తెలిసిన వారు పెద్దవడుగూరు ఎస్‌ఐ 9440796826, యాడికి సీఐ శంకర్‌రెడ్డి 9491308871కి సమాచారం అందించాలని ఎస్‌ఐ శ్రీనివాసులు కోరారు.

బేతాపల్లి పీహెచ్‌సీ వైద్యాధికారిగా ప్రవీణ్‌కుమార్



గుత్తి రూరల్: బేతాపల్లి పీహెచ్‌సీ వైద్యాధికారిగా ప్రవీణ్ కుమార్ బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడి వైద్యాధికారి సందీప్‌యాదవ్‌కు కర్నూలు మెడికల్ కాలేజీలో మెడిసిన్‌లో పీజీ చేసేందుకు వెళ్లారు. దింతో ప్రభుత్వం యాడికి వైద్యాధికారి ప్రవీణ్‌కుమార్‌ను ఇక్కడికి బదిలీ చేశారు. ఈ సందర్భంగా వైద్యాధికారి ప్రవీణ్‌కుమార్ మాట్లాడుతూ నిత్యం మండల ప్రజలకు అందుబాటులో ఉంటూ మెరుగైన వైద్య సేవలను అందిస్తానన్నారు.

ధర్మ ప్రచార వారోత్సవాలు

పెద్దపప్పూరు: అశ్వత్థం నారాయణ స్వామి క్షేత్రంలో ధర్మ ప్రచార వారోత్సవాల్లో భాగంగా బుధవారం రాఘవేంద్ర స్వామి భజన బృందం సభ్యులు భక్తి గీతాలను ఆలపించారు. భక్తులకు ఆలయ చైర్మన్ చిక్కే పల్లి శ్రీనివాసరెడ్డి, ఈఓ సుబ్రమణ్యం అన్నదానం ఏర్పాటు చేశారు.